నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
సోమవారం 4 డిసెంబర్ 2023 MONDAY, DECEMBER 4, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8

## మూడోసారి విజయాన్ని ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు

'మూడోసారి ఆశీర్వదించి విజయాన్ని చేకూర్చిన సూర్యాపేట నియోజకవర్గ ఓటర్లు, ప్రజలందరికీ ధన్యవాదాలు. వస్తున్న గాలిని తట్టుకొని సూర్యాపేట చైతన్యాన్ని మరోసారి ప్రదర్శించి ఎట్టి పరిస్థితుల్లోనూ జగదీశ్‌రెడ్డి కావాలని నాకు అండగా నిలిచారు. పది సంవత్సరాలుగా ప్రజలు ఇచ్చిన అవకాశంతో సీఎం కేసీఆర్‌తో మాట్లాడి వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సూర్యాపేటను ప్రశాంతంగా ఉంచాం. అదే విశ్వాసంతో ప్రజలు మరోసారి గెలిపించారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత అకుంటిత దీక్షతో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా. ఈ విజయం కోసం రాత్రింబవళ్లు పనిచేసిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా నమస్కారాలు. తాజా పరిస్థితుల్లో వచ్చే ప్రభుత్వం వారి మ్యానిఫెస్టో అమలు చేస్తుందని ఆశిస్తున్నా. ప్రజలు అవకాశం ఇస్తే అధికారంలో, లేదంటే ప్రతిపక్షంలో ఉండాల్సిందే. జనం మార్పు కోరుకున్నారు. తప్పకుండా ప్రజల పక్షాన ఉండి పని చేస్తా. ఇన్నాళ్లు మంత్రిగా ఎంతో బాధ్యతగా ఉన్నాను. ఇక మీదట కూడా మరింత బాధ్యతతో ఉంటా'

– ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం తీసుకున్న అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి




సూర్యాపేట ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# కాంగ్రెస్ విజయం

## ఉమ్మడి జిల్లాలో 11 చోట్ల గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు

## సూర్యాపేటలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం

### విజేతలు


కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్లగొండ)


నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్)


కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు)


నేనావత్ బాలూనాయక్ (దేవరకొండ)


వేముల వీరేశం (నకిరేకల్)


నలమాద పద్మావతి (కోదాడ)


కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి (భువనగిరి)


బీర్ల అయిలయ్య (ఆలేరు)


మందుల సామేల్ (తుంగతుర్తి)


బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ)


కుందూరు జయవీర్‌రెడ్డి (నాగార్జున సాగర్)

- నల్లగొండ, మునుగోడులో కోమటిరెడ్డి బ్రదర్స్ గెలుపు
- హుజూర్‌నగర్, కోదాడలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతుల విజయం
- తొలిసారి ఎమ్మెల్యేలుగా ఐదుగురి ఎన్నిక
- కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు
- ప్రజాతీర్పును గౌరవిస్తామన్న బీఆర్‌ఎస్
- ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు

మధ్య పేజీల్లో..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి మొదలైన కౌంటింగ్ సాయంత్రం 5 గంటల వరకు సాగింది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 11 చోట్ల గెలుపు సాధించారు. సూర్యాపేటలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. నల్లగొండ, మునుగోడులో పోటీ చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్, హుజూర్‌నగర్, కోదాడలో బరిలో నిలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి దంపతులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేలుగా ఐదుగురు గెలుపొందారు. తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో జిల్లా అంతటా కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటామని బీఆర్‌ఎస్ ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం మూడు చోట్ల కౌంటింగ్ జరుగగా అన్ని చోట్లా లెక్కింపు సజావుగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

*– నల్లగొండ ప్రతినిధి/యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ)*

## శ్రీకాంతాచారికి నివాళి



తెలంగాణ మలి ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. శ్రీకాంతాచారి విగ్రహాలు, చిత్రపటాల వద్ద జోహార్లు అర్పించి ఆయన త్యాగాన్ని కొనియాడారు. మోత్కూరు మండలం పొడిచేడులో శ్రీకాంతాచారి విగ్రహానికి ఆయన తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారి పూల మాల వేసి నివాళి అర్పించారు.

– మోత్కూరు, డిసెంబర్ 3

7లో..

## గుట్టలో భక్తుల కోలాహలం

- లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- కార్తిక మాసం, ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో రాక
- సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న దంపతులు



ప్రధానాలయంలో స్వామివారి దర్శనానికి బారులుదీరిన భక్తులు

వివరాలు 8లో..